RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 బుధవారం27 నవంబర్ 2024

Digital Edition

## రేవంత్ రెడ్డి రిక్వెస్ట్‌కు ప్రియాంక గాంధీ సై



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. సోమవారమే రేవంత్ రెడ్డి దేశ రాజధానికి చేరుకున్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీతో సమావేశం కానున్నారు.ప్రజాపాలన విజయోత్సవాలకు వారిని కాంగ్రెస్ పెద్దలను సీఎం ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోన్న విషయం తెలిసిందే.తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించేలా ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి జిల్లాల్లో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు.9వ తేదీన సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు రేవంత్ రెడ్డి. అదే రోజు సాయంత్రం జరిగే వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ప్రతిభావంతులను ఆహ్వానించనుంది. నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించనుంది.ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ లోక్‌సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రాను ఆహ్వానించారు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. వాయనాడ్ లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలో ఘన విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## 'మహా' హైడ్రామా అసెంబ్లీ రద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి మూడు రోజులు గడుస్తోన్నప్పటికీ ఇంకా ముఖ్యమంత్రి ఎవరనేది తేలట్లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్..,బీజేపీ 149 సీట్లల్లో పోటీ చేసి132 చోట్ల విజయం సాధించింది. షిండే వర్గం శివసేన 81 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టగా 57 మంది గెలుపొందారు. అజిత్ వర్గానికి చెందిన ఎన్సీపీ మొత్తం 59 స్థానాల్లో పోటీ చేయగా 41 సీట్లు ఈ పార్టీ ఖాతాలో పడ్డాయి. లోక్‌సభ ఎన్నికలతో పోల్చుకుంటే ఇప్పుడు ఈ మూడు పార్టీల ఓటుబ్యాంకు అమాంతం పెరిగింది.ఈ కూటమిలో ఏ ఒక్క పార్టీకి కూడా సొంతంగా ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ దక్కకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ మూడు పార్టీలు ఖచ్చితంగా పరస్పరం సహకరించుకోగలిగితేనే వరుసగా రెండోసారి మహాయుటి అధికారంలోకి రాగలుగుతుంది.ఈ పరిణామాల మధ్య ఏక్‌నాథ్ షిండే సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన పదవికి రాజీనామా చేశారు. కొద్దిసేపటి కిందటే షిండే, దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్.. ముంబై కొలాబా ప్రాంతంలోని రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు.అనంతరం ఆయనకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ రాజీనామాను గవర్నర్ తక్షణమే ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఏక్‌నాథ్ షిండేకు సూచించారు. షిండే రాజీనామాతో అసెంబ్లీ రద్దయినట్టయింది.



## అదే జరిగితే సర్కార్ కూలడం ఖాయం

మన సాక్షి గొంతుక డెస్క్ మరోసారి ఈవీఎంల ట్యాంపరింగ్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఓ వైపు బ్యాలెట్ విధానం పునఃప్రవేశపెట్టాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించగా మరోవైపు ఇదే బ్యాలెట్ విధానంపై ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హాట్ కామెంట్స్ చేశారు.ఎన్నికల నిర్వహణకు ఈవీఎం లు వద్దని స్పష్టం చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ప్రసంగించిన ఖర్గే.. బ్యాలెట్ పేపర్లే కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందని వెల్లడించారు. బీజేపీ రాజ్యాంగాన్ని పొగడుతూనే లోలోపల వారు రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టార ఈ యాత్రలో ఆయనతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కదిలి వచ్చారు. దాంతో మోడీని ఆపగలిగాం. లేకుంటే నరేంద్ర మోడీనియంతలా వ్యవహరించేవారన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మెజార్టీ లేదని అది మైనార్టీ ప్రభుత్వం అన్నారు. చంద్రబాబు , నితిష్ కుమార్ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నదని వారు మద్దతు ఉపసంహరించుకుంటే మోడీ ప్రభుత్వం పడిపోతుందన్నారు.



## వరంగల్ విమానాశ్రయాన్ని పూర్తి చేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అందుభాగంగా తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

# కొండారెడ్డిపల్లి అష్టదిగ్బంధం

## : మీడియా, రాజకీయ నాయకులకు నో ఎంట్రీ






మన సాక్షి గొంతుక /నాగర్‌కర్నూల్ జిల్లా:కొండారెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి అంతిమయాత్ర ప్రభుత్వ ఆంక్షల నడుమ కొనసాగింది. 85 ఏళ్ల సాయిరెడ్డి, 22న ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు.గ్రామంలో ఆంక్షలు:పోలీసులు కొండారెడ్డిపల్లిని పూర్తిగా అష్టదిగ్బంధం చేశారు. మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు గ్రామంలోకి ప్రవేశించకుండా గ్రామంలోని రహదారులను బారికేడ్లతో మూసివేశారు. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు రోడ్డును క్లోజ్ చేయడంతో, మృతదేహాన్ని ఇరుకు గల్లీ మార్గాల ద్వారా తరలించారు.స్థానికుల విచారం,14 ఏళ్ల పాటు గ్రామ సర్పంచ్‌గా కొనసాగిన సాయిరెడ్డి, గ్రామస్తుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నాయకుడిగా పేరొందారు. అయితే భయంతో చాలా మంది స్థానికులు ఆయన చివరి చూపుకు కూడా రాలేకపోయారు. గ్రామ ప్రజలు తమకు అత్యంత ఆప్తుడిని కోల్పోయిన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వ చర్యలు, పోలీసుల వ్యవహారం ప్రజల్లో,చర్చనీయాంశమయ్యాయి. గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు సాయిరెడ్డి మరణంపై న్యాయసాయం కోరుతున్నారు. సాయిరెడ్డికి ఇదే చివరి వీడ్కోలు అవుతుందని ఎవరూ ఊహించలేదు అని వారు తమ బాధను వ్యక్తం చేశారు.ఘటనా స్థితిని పర్యవేక్షించిన అధికారులు, ఆంక్షల పరిపాలనపై వివరణ ఇవ్వాల్సి ఉంది.

# ఓటర్ లిస్ట్ జాబితా పై సమావేశం

## నిర్వహించిన ఎంపీడీఓ వెంకయ్య గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో పొలిటికల్ పార్టీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్టు జాబితాలో మార్పుల చేర్పుల విషయంపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ ఈనెల 30వ తేదీన ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, బిజెపి తరపున బండమీది వెంకన్న, కాంగ్రెస్ తరపున పొడవు శ్రీనివాస్, సిపిఎం తరపున మల్లేష్, సిపిఐ తరపున చంద్రయ్య పాల్గొన్నారు.

# పెద్దవూర కస్తూర్బా స్కూల్ కు సిసి రోడ్డు శంకుస్థాపన

## చేసిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి





మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జునసాగర్ నియోజకవర్గంనాగార్జున సాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలంలోని కస్తూర్బాయ్ స్కూల్ నూతన సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొని. సిసి రోడ్ శంకుస్థాపన చేశారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బుగిరి గౌడ్ నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్ మండల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిర్ స్కూల్ లో

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సామాజిక సమరసత సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ఉపాధ్యాయులు క్లుప్తంగా వివరించి ప్రతిజ్ఞ చేయించారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛను కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి, దేశ సమగ్రతకు పాటుపడాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఇటీవల జరిగిన కానిస్టేబుల్ పోటీ పరీక్షలలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన అరవింద్, వెంకట్ లు ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఈనెల 30వ తేదీన ఉద్యోగంలో చేరుతున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహ విభాగ్ కన్వీనర్ దామోదర్ రెడ్డి, బచ్చు రామ్మోహన్, నర్సింలు, అనిశెట్టి సురేష్, శ్రీపాల్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, అరవింద్, సంగమేశ్, ప్రధానోపాధ్యాయురాలు శిరీష పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం

## అవలంబిస్తున్న తీరు బాధాకరం

- ఐ ఎన్ టి యు సి . నియోజకవర్గం అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జునసాగర్ నియోజకవర్గం

నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుమల మండలం హాలియా పట్టణంలో కార్మికుల పట్ల కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి నియోజకవర్గం అద్యక్షులు షేక్ అన్వరుద్దీన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు, చాగంటి కోటేశ్వరరావు భేటీ




అమరావతి మన సాక్షి గొంతుక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ వేద పండితుడు చాగంటి కోటేశ్వరరావు గారిని ఆహ్వానించి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యువతలో నైతిక విలువలను పెంపొందించడం అత్యవసరమని, వీటిలో మహిళల గౌరవం, పెద్దల పట్ల శ్రద్ధ, తల్లితండ్రుల మాటలకు విలువ వంటి అంశాలు ముఖ్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఈ విలువలను అనుసరించి సమాజంలో సద్వ్యవహారాలకు మార్గదర్శకులుగా నిలవాలన్న ఆయన సూచించారుఈ సమావేశంలో సీఎం చంద్రబాబు,చాగంటి కోటేశ్వరరావు వారిని శాలువాతో సత్కరించి, శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు. ఇది ఆధ్యాత్మిక విలువలకు పునాది అని సీఎం అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు నైతిక విలువలు నేర్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

### బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో

# చిత్ర యూనిట్ ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ సభ్యులు మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత డా. రోజా భారతి మాట్లాడుతూ 2025 జనవరిలో విడుదల కాబోతున్న సినిమా పోస్టర్ ను ఆలయ ఆవరణలో శివుని ఆశీస్సులతో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. చిత్ర యూనిట్ ను ఆలయ కమిటీ శేష వస్త్రాలతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, లీలావతి, గోపాల్, ప్రమోద్ ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్సీ కోటిరెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గంనల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.నిడమానూరు మండలం, సూరేపల్లి గ్రామంలోవెనిగండ్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో.ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి .ధాన్యం కొనుగోలు కేంద్రంను రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూరైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోవేనిగండ్ల పిఎసిఎస్ చైర్మన్ కె వి రామారావు,సూరేపల్లి తాజా మాజీ సర్పంచ్ రాంబాబు, వెనిగండ్లా తాజా మాజీ సర్పంచ్ పోలే డేవిడ్ , సీఈఓ రాఘవరావు , ప్యాక్స్ డైరెక్టర్లు,మార్కెట్ డైరెక్టర్,గ్రామ రైతులు, నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవాలు కావు ... అపజయోత్సవాలు

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు...



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి మల్యాల మండలం మ్యడంపల్లిలో మంగళవారం బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు చేయడం.. హాస్యాస్పదం, ఆరుగ్యారంటీ లో ఏ ఒక్క గ్యారంటీ సరిగా అమలు చేయకుండా.. ఉత్సవాలు జరుపడం.. ప్రజలని తప్పు దారి పట్టించడమే తప్ప ఏమి లేదు. మీరు ఎం సాధించారాని ఉత్సవాలు జరుపుతున్నారో తెలుపాలన్నారు.. తెలంగాణ లో ప్రతి మహిళ కి 2500%శ్రీ%,- ఇస్తామని దాని జడేలేదాన్నారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం,రైతులకు రైతు భరోసా, రుణ మాఫీ చేస్తామని అమలు చేయలేదు , అలాగే ఇందిరమ్మ ఇళ్లు. గృహ జ్యోతి.. ఆసరా పెన్షన్ లు , ఒక్క కొత్త రేషన్ కార్డు మంజూరు చేయనందుక..ఈ విజయోత్సవ సంబరాలు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను గారడి మాటలతో మోసం చేసినందుకు ప్రభుత్వం ప్రజలకి క్షమాపణలు చెప్పి. ఉత్సవాలు జరుపుకోవాలని.. ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. అభివృద్ధి పనులకి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించారో తెలుపండి.గ్రామాలలో అభివృద్ధి పనులకి జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకుని మీరు ఉత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి మీద చిత్త శుద్ధి ఉంటే..గడిచిన సంవత్సరంలో ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదు..ఈజిఎస్ నిధులు తోనే గ్రామాలు అభివృద్ధి నోచుకుంటున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు చేసింది ఏమీ లేదని. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అన్ని గ్యారంటీ లను పూర్తి స్థాయిలో అమలు పరచి ఉత్సవాలు జరుపుకోవాలని. డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ సమావేశం లో పిల్లి రాజశేఖర్, కొక్కెర మల్లేష్ యాదవ్ , మారుతి,, రంజిత్ కుమార్ , గణేష్,, మధు, శంకర్.. మల్లేష్,, రాజు కుమార్, కుమార్ పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా

# వంటేపాక శ్రవణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/రంగారెడ్డి: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం వంటేపాక శ్రవణ్ కుమార్ కు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగానియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు.సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు.నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు.ఇక్కడ స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు.కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ,అధికారికి లేదన్నారు.సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా రజినీ ప్రియ రెడ్డి,శివ,బత్తుల మహేష్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులు నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎస్సీ, ఎస్టి, బిసి,మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా,హిల్ కాలనీ బస్టాండ్ ఆవరణలో,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన,నాయకులు,ఆదాస్ విక్రమ్ మాదిగ, మంద కిషోర్, మత్య కారుల సంఘ నాయకులు,మైలపల్లి రమణ,రమావత్ కొండల్ నాయక్, పొట్ట పోగు సైదులు,రఫీ, తదితరులు పాల్గొన్నారు,

# రాజ్యాంగ స్ఫూర్తినికొనసాగించాలి



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: 75వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ ప్రజల కొన్నేళ్ల తపస్సు త్యాగం,సామర్థ్యాల ఫలితమేరాజ్యంగమని,ప్రజలందరూ రాజ్యాంగ స్ఫూర్తినికొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సంకటి రమేష్,ప్రధాన కార్యదర్శి సంకటి పరుశరాములు,గ్రామ మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం,పెంబర్తి గ్రామ ఎంపిటిసి మూల రవి,బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీర్మాల రత్నం,అంబేద్కర్ సంఘం సలహాదారు కంత్రిరి రాజు,మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు నిర్మల భాస్కర్,మైనార్టీ సంఘం ప్రెసిడెంట్ ఎండి జహీర్,గొలుసుల దుర్గాచలం(గద్దర్), కంతిరి ప్రేమ్ సాగర్,ఆత్మకూరి శ్రీను,గొలుసుల నరసింహులు,అంబాల రఘునాథ్,గ్యాదరి నరసింహులు,సంకటి శివ,నీర్మాల రవి,బాల్దే పర్వతాలు,రఘులు,పిన్నింటి రాజు,సంకటి సంపత్,సంకటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మా టీచర్ ఇక లేడా స్కూల్ పిల్లల రోదన






మన సాక్షి గొంతుక నవంబర్ 26 (గంగారం )ఉదయన్నే స్కూలుకు వచ్చి పిల్లల అలర పాలన చూసుకుని టీచర్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో ముదిచిందడం పిల్లలు తమ సారు లేదని తెలిపాక వాళ్ళ రోదన వర్ణనాదితం, పిల్లలు తమ సారు ఈక లేదని రాదని తమ ఆవేదనను దుఃఖం రూపంలో వ్యక్తం చేశారు గ్రామస్తులు కూడా వచ్చిన కొంత కాలంలోనే మాకు అందరికీ కుటుంబ సభ్యుల కలిసిమెలిసి మా పిల్లలకు బంగారు భవిష్యత్తును అందిస్తాడని అనుకున్నాం కానీ అందరాని లోకానికి వెళ్తాడని అనుకోలేదు ఆయన దేవుడు మంచివారిని ముందే తీసుకెళ్తాడని ఆ గ్రామస్తులు తమ బాధను వ్యక్తం చేశారు అయినా ఆ కుటుంబానికి మా గ్రామం నుండి ఎంతో కొంత ఆర్థిక సాయం చేయాలని గ్రామంలో తలు కొంత ఆర్థిక సాయం అందించి దానిని ఆ ఉద్యోగి భార్య పిల్లలకు గ్రామంలోని పెద్దమనుషులు అందరూ కలిసి వెళ్లి ఆ కుటుంబానికి అందించడం జరిగింది. అక్కడి గ్రామస్తుల ను అడిగి తెలుసుకోగా ఆ టీచర్ గురించి గ్రామస్తులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.ఎంతో పోరాటం, ఎంతో శ్రమ, ఎంతో ఓర్పుతో, 45 సంవత్సరాల వయస్సు మీద పడినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పట్టువదలని విక్రమార్కుడిలా డీఎస్సీ 2024 కి ప్రిపేర్ అయ్యి, సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగాన్ని పొందాడు. జీవితంలో ఇక తనకు రాదనుకున్న ఉద్యోగాన్ని సాధించినందుకు తనతో పాటుగా భార్య పిల్లలు కూడా సంబరాల్లో మునిగిపోయారు.కానీ, విధి వక్రీకరించింది.. దురదృష్టం అతని కుటుంబాన్ని వెంటాడింది.. మొదటి నెల జీతం అందుకోకుండానే.. ఆ జీతం డబ్బులతో తన కుటుంబానికి పండ్లు, స్వీట్ కొని ఇవ్వకుండానే..తన తల్లిదండ్రులకి తోబుట్టువులకి బట్టలు పెట్టకుండానే..నెల రోజులు అయినా నిలవని ఆనందంయాక్సిడెంట్ రూపంలో అతన్ని కబళించింది!!

# శివ కేశవుల తిలకధారణ ఆకారంలో దీపాలంకరణ



**మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**

ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం వద్ద కార్తీకమాసం ఏకాదశిని పురస్కరించుకొని వనదుర్గమ్మ ముందు శివ కేశవుల తిలకధారణ ఆకారంలో దీపాలంకరణ...మరియు ఆకాశదీపం

### ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రిందా

# మెదక్ జిల్లా కు 5 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు

- ప్రభుత్వ పాఠశాల్లో టాయిలెట్స్ క్రింద 12 లక్షలు
- సిసిరోడ్ల నిర్మాణం కు 3 కోట్ల 60 లక్షలు
- గ్రామపంచాయితీ బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 1 కోటి 20 లక్షలు
- అంగన్ వాడీల బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 48 లక్షలు మంజూరు
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద మెదక్ జిల్లాకు 5 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలోని పలు మండలాల్లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడారు. మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల్లో నూతనంగా టాయిలెట్స్ నిర్మాణం చేపట్టేందుకు 12 లక్షల రూపాయలు, అదే విధంగా జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణం కు 3 కోట్ల 60 లక్షల రూపాయలు, గ్రామపంచాయితీ బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 1 కోటి 20 లక్షలతో పాటు అంగన్ వాడీల బిల్డింగ్ ల నిర్మాణం కొరకు 48 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు ఆయన తెలిపారు. అంతే కాకుండా మెదక్ జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ప్రజావిజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మంగళవారం మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంలో ప్రజావిజయోత్సవాల్లో భాగంగా ఎల్లాపూర్ గ్రామంలో సిఆర్ఆర్ పథకం ద్వారా మంజూరు అయిన రోడ్డు పనులకు ఆయన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శంఖుస్థాపన చేశారు. అదే విధంగా హావేళిఘణాపురం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద సిసి రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, భరత్, శ్రీధర్, హావేళిఘణపురం మండల నాయకులు లక్కరు శ్రీనివాస్, బాలకిషన్, పరుశురాం, అక్బర్, శ్రీకాంత్, రాంచందర్, పద్మారావు, పోశెట్టి, రాము, యాదగిరి, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, పేరూర్ శంకర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీసీసీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష

## పదవి కోసం దారా భాస్కర్ వినతి

మన సాక్షి గొంతుక,/తెలంగాణ బ్యూరో



మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం టీపీసీసీ కో ఆర్డినేటర్ దారా భాస్కర్ వినతి పత్రం సమర్పించారు. టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి, తన గత సేవలను వివరించి, ఈ పదవి తనకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.దారా భాస్కర్ మాట్లాడుతూ:గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలక సభ్యుడిగా నిరంతరం సేవలందించానని, ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి ఉపఎన్నికలో పార్టీ ఆదేశాల మేరకు బాధ్యతలు నిర్వర్తించానని, ప్రత్యేకించి అసెంబ్లీ దేవరకొండ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో కొల్లాపూర్ కో ఆర్డినేటర్‌గా పని చేసి గెలుపు కోసం కృషి చేశానని వివరించారు.కాంగ్రెస్ పార్టీ విజయానికి తాను చేసిన కృషిని గుర్తించి డీసీసీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంలో ఆయన చేసిన విజ్ఞప్తి పట్ల టీపీసీసీ అధ్యక్షుడు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

### ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం

ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో విద్యార్థుకు,ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధికొల్చారం మండలం పోతన శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారుధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు.పౌష్టిక ఆహారాన్ని అందించాలిప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు.వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడలో ఘనంగా

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి:ఇబ్రహీంపట్నం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, అందరినీ సమానంగా చూడాలని, అందరికీ అవకాశాలివ్వాలని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చని ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం కల్పించినవే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ అంబేద్కర్ కమిటీ సభ్యులు బోసుపల్లి వీరేష్, నరుకుడి సహదేవ, నల్లోల యాదయ్య, నరాల మల్లేష్, నరాల రఘు, కొంగరి నరసింహ, నల్లోల బుగ్గ రాములు, నరాల జంగయ్య, అజయ్ లతోపాటు మడుపు వెంకటేష్, మంత్రి యాదయ్య, శ్రీను, శబీర్ తదితరులు పాల్గొన్నారు.




పట్టణానికి చెందిన బాల్దే బిక్షపతి గారి మొదటి వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లాలోని అతిధి అనాధ ఆశ్రమం లో వారి కుటుంబ సభ్యులచే అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.వారి కుటుంబ సభ్యులు భార్య ఉప్పలమ్మ,కొడుకు కోడలు బాల్దే శ్రీశైలం స్వప్న,మనుమడు అభిలాష్,మనుమరాలు అనుష్క,కూతురు అల్లుడు మహేశ్వరీ రవి,మనుమరాలు హాసిని మనుమడు అశ్విన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా చిన్న పిల్లల మధ్య అన్నదానం కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్దే శ్రీశైలం,జోగు భాస్కర్,ఎల్లయ్య,అనిల్,నరేంద్ర పవన్,మను,జోగు ఉదయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



### మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:

# ఎన్.హెచ్ఆర్.సి మండల అధ్యక్షులుగా

## వీరమల్ల రామస్వామి

### ములుగు పట్టణ అధ్యక్షురాలుగా ఉప్పల కోమల నియామకం

నియామకాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ములుగు టౌన్: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్ఆర్.సి) ములుగు మండల అధ్యక్షులుగా ఇంచర్ల గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వీరమల్ల రామస్వామి,ములుగు పట్టణ అధ్యక్షులుగా ఉప్పుల కోమలను నియమించినట్లు జిల్లా ఎన్నికల ఇన్చార్జి కోడిపాక రవి తెలిపారు.ఈ మేరకు ఎన్.హెచ్ఆర్.సి జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు నియామక ఉత్తర్వులు అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,అవినీతి,అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని వారికి సూచించారు.రాష్ట్ర,జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి,నిజాయితీతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ఏర్పాటైన ఎన్.హెచ్ఆర్.సి సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.తమకు ఈ పదవులు అందించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు బలుగూరి సంజీవయ్య,కూరాకుల బాలకృష్ణ, ఓంకారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ,ప్రజల భద్రతపై అన్ని వర్గాలతో

## అవగాహన సదస్సు నిర్వహించాలని వినతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లాలో ఫైర్ నిబంధనలు పాటించని వ్యాపార,వాణిజ్య, వివిధ రంగాల సంస్థలపై చర్యలుతీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు సీపీఎం జిల్లా కమిటీ నేతలు వినతిపత్రంఅందజేశారు.ఫైర్ సేఫ్టీ,ప్రజల భద్రతపై అన్ని వర్గాలతోఅవగాహన సదస్సు నిర్వహించాలని నేతలు కోరారు.జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ఉన్నారు.



# డిసెంబర్ 1 హైదరాబాదులో జరిగే మాలల

## సింహగర్జన సభ జయప్రదం చేయండి

మన సాక్షి గొంతుక ప్రతి నిధి నల్గొండ జిల్లారాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉందిఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబుడిసెంబర్ 1న హైదరాబాద్ లో జరిగే మాలల సింహగర్జన విజయమార్గం చేయాలని పిలుపు ప్రపంచంలోనే మహొన్నతమైన భారత రాజ్యాంగాన్ని మనువాదుల కుట్రల నుంచి రక్షించుకోవాలసిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరునిపై ఉందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ లకుమాల మధుబాబు అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాల మహానాడు నల్గొండ జిల్లా కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాలమధుబాబు అధ్యక్షతన 75వ రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు, భారత భూమిపై ఉన్న ప్రతీ జీవి, నిర్జీవికి రక్షణ, స్వేచ్ఛ, సమాన హక్కులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వార కల్పించారని తెలిపారు. ఈలాంటి మానవీయ రాజ్యాంగాన్ని మనువాద శక్తులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటున్నారని విమర్శించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కో చైర్మన్లు సంద యాదగిరి, నామ చక్రవర్తి, రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ లింగం పిచ్చయ్య, తో కలిసి డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాదులో ఫర్ డే గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన కు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభకు మాలలంతా ఐక్యంగా కలిసివచ్చి ఇంటికోమనిషి ఊరికో బండి లెక్కన కదలి రావాలని సింహ గర్జన సభను విజయవంతం చేసి మాలల ఐక్యతను చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, నల్లగొండ నియోజకవర్గ కో కన్వీనర్ అన్నిమల లింగస్వామి, నాగార్జునసాగర్ నియోజకవర్గ కో కన్వీనర్ అన్నిమల్ల డిండిప్రసాద్, నల్గొండ మండల కన్వీనర్ బోగిరి రామకృష్ణ, గుర్రంపోడు మండల కన్వీనర్ ముసుకు పృథ్వి, కనగల్ మండల కో కన్వీనర్ జక్కనితీష్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో ఐఎస్ఐ అనుమతిలేని

## వాటర్ ప్లాంట్లను ను సీజ్ చేయాలి




మున్సిపల్ కమిషనర్,చైర్మన్ వాటర్ ప్లాంట్ల పైన నిర్లక్ష్యం వీడాలి

సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ పట్టణంలోని ఐఎస్ఐ అనుమతి లేని వాటర్ ప్లాంట్లను సీజ్ చేయలేని మున్సిపల్ కమిషనర్ చైర్మన్ పాలకవర్గం నిర్లక్ష్యం వీడి వాటర్ ప్లాంట్లను సీజ్ చేసి జనగామ పట్టణంలో మంచినీటిని అందించాలని జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు.పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో శాఖ కార్యదర్శిల సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు కల్యాణము లింగం అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మున్సిపల్ చైర్మన్ కమిషనర్,శానిటేషన్,పాలకవర్గం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్ ను అదుపు చేసి పట్టనవాసులకు స్వచ్ఛమైన మంచినీరును అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పగిడిపల్లి బాలమణి,బండ సౌందర్య,శాఖ కార్యదర్శిలు దామెర అబ్రహం లింకన్,కొమ్మలోని రాజు,మాదాసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల లో ఘనంగా

## రాజ్యాంగ దినోత్సవం



మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి మల్యాల మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బ్లాక్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమందరం మన రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశంలో శాంతి, అభివృద్ధి, సమృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ముల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకులు బోట్ల ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తాళ్ల హరినాథ్, జలంధర్, నర్సయ్య,విశ్వనాథ్, గంగ స్వామి, నాంపల్లి, శ్రీనివాస్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ

## భవనం శంకుస్థాపన కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జునసాగర్ నియోజకవర్గం

నాగార్జున సాగర్ నియోజకవర్గం,తిరులగిరి సాగర్ మండలంలోని, రాజవరం గ్రామంలో నూతన గ్రామ పంచాయితి భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రేస్ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, యువజన కాంగ్రేస్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ , మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ , కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్, రాజవరం ఎంపీటీసీ నెమలి శ్రీధర్ రెడ్డి , రాఘవ రెడ్డి, మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు అనుముల అంజి, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రేస్ నాయకులు చిన వెంకటేశ్వర్లు, దుగ్గె సైదులు, అంజి, పోల్ రాజు , గోపిశెట్టి వెంకన్న, చిన మైసయ్య, చిన మల్లయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయికి

## బాచారం విద్యార్థి అబ్దుల్లా




– రాష్ట్రస్థాయిలో బంగారు పతకం

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి

మెదక్ నియోజకవర్గం లోని పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన అబ్దుల్లా రాష్ట్రస్థాయిలో బంగారు పథకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు కోచ్ నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రామగుండం పెద్దపల్లిలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అధిక బరువు కేటగిరీలో బంగారు పతకం సాధించాడని, వచ్చేనెల ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొననున్నాడని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మెదక్ గుల్షన్ క్లబ్ లో సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ వద్ద శిక్షణ పొందుతున్న అబ్దుల్లా గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ నగేష్ శిక్షణలో జాతీయస్థాయికి ఎంపికవడం పట్ల బాచారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన

## ఎమ్మెల్యే, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం లోని బొనకొల్లూరు గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకన్న 5 లక్షల సీసీ రోడ్డు పనులకు





కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి బీటీ రోడ్లు లేవు మట్టి రోడ్లు మాత్రమే ఉన్నాయి నేను అధికారులకి కూడా చెప్పాను.పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో పెద్ద రోడ్లు వచ్చినట్లయితే ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇక్కడే ఇవ్వాలని కోరాను, నాకు అవకాశం ఉన్న మేరకు గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ వచ్చేందుకు ప్రయత్నంచేస్తానని గ్రామస్తులందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారుఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చేర్యాల నల్ల నాగుల శ్వేతా వెంకన్న , ఇర్రి రమణారెడ్డి,బోడిగం చంద్రారెడ్డి,గంగం సతీష్ రెడ్డి, కృష్ణంరాజు, కల్లూరి అనిల్ రెడ్డి, కొండి వెంకటరెడ్డి, షబ్బీర్, వేణు, మీసాఆయిలయ్య , శ్రీను,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ

## చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ నవంబర్ 26... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ గారి ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను అందరికీ కనిపించే విదం గా ప్రదర్శించాలని, పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మర్చినట్టు ఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన అన్నారు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ననుసరించి నడిపిస్తున్న సర్టిఫికెట్ గడువు తీరినా రెన్యూవల్ చేయించని విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ కు నోటిస్ లు జారీచేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.